1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | జులై 10, 2024 | www.navatelangana.com



నూతన ఎస్సైగా సైదులు

నవతెలంగాణ-శాలిగౌరారం

మండల నూతన ఎస్సైగా డి.సైదులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై మండలానికి వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన ప్రవీణ్ కుమార్ వీఆర్ నల్గొండ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. పలువురు ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

యాదమ్మ మృతికి ఎమ్మెల్యే సంతాపం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో మాజీ మార్కెట్ చైర్మెన్ కాటం వెంకటేశం తల్లి కాటం యాదమ్మ మంగళవారం మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి , సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, లడే రాములు ,నర్రా మోహన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ ఏనుగు రఘుమమా రెడ్డి, మాద యాదగిరి, గాధగోని కొండయ్య ,కేతపల్లి సుందర్, మాధవరెడ్డి ,గంట్ల నర్సిరెడ్డి, పిషాటి మాధవరెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

ఉద్యోగ బదిలీలు 20 లోగా పూర్తి కావాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం, మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు, ఉద్యోగుల బదిలీలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత జూన్ మాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాలో వన మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారని, రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లకు పైగా మొక్కలు నాటే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని, గ్రామాలకు అవసరమైన మొక్కలను, అందులో పెద్ద మొక్కలను నాటాలని, ప్రతి మొక్కను జియో టాగ్ చేయాలని సూచించారు. ఆడబిడ్డలను ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని తెలిపారు.సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి సంఘాలను ప్రోత్సహించడం, మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని, 16 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులలో పూర్తి కాని పనులను వెంటనే చేయాలని తెలిపారు. టీచర్ల బదిలీలు విజయవంతంగా జరిపిన విధంగానే ఉద్యోగుల బదిలీలు నిబంధనలను పాటిస్తూ ఈనెల 20 లోగా ముగించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కే. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, పూర్ణచంద్ర, డిఆర్‌ఓ రాజ్యలక్ష్మి, జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, డిపిఓ మురళి, డిఎంహెచ్ఓ. డా. కళ్యాణ చక్రవర్తి, ఐసిడిఎస్ పీడీ సక్కుబాయి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ... నాణ్యమైన భోజనం అందించాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి హాస్టల్‌లో విద్యార్థులకు అందించే అల్పాహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పోషకాలు లేని అల్పాహారం ఆదిస్తున్నారా అని ప్రిన్సిపాల్‌పై, హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఉదయం విద్యార్థులకు అందించే అల్పాహారం లిస్ట్, మంగళవారం అందించిన అల్పాహారంలో అందించిన వస్తువుల లిస్ట్‌ను వెంటనే నాకు అందించాలన్నారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. హాస్టల్‌లో మరుగుదొడ్లు శుభ్రంగా లేవని, దోమలు అధికమై విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే శుభ్రపరిచి ప్రతిరోజు శానిటైజ్ చేయాలన్నారు. పాఠశాల సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఏమైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో బాలాజీనాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి-ఎమ్మెల్యే

మండలంలోని అవంతీపురం మార్కెట్‌యార్డులో మార్కెట్ సెక్రటరీ, సిబ్బందితో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ బాధ్యతగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



సాగర్ డ్యామ్‌ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

నాగార్జునసాగర్ డ్యాంను మంగళవారంనాడు తెలంగాణ క్యాడర్‌కు చెందిన ట్రైనీ కలెక్టర్లు సందర్శించారు. తెలంగాణ క్యాడర్ కు చెందిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు తెలంగాణలోని పలు జిల్లాలలో అసిస్టెంట్ కలెక్టర్లుగా కేటాయించబడ్డారు. వీరు తెలంగాణ దర్శన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగార్జునసాగర్‌ను చేరుకొని బుద్ధవ నాని సందర్శించారు. మంగళవారం నాగార్జునసాగర్ ప్రధాన డ్యాంను, గ్యాలరీలను వీక్షించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం ప్రత్యేకతలను, వివరాలను వివరించారు. అనంతరం ఈ బృందం నాగార్జునసాగర్ జలాశయంలో లాంచిలో విహరించారు. వీరితో పాటు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ పెద్ద బోయిన, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వరరావు, ఆర్‌ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, సాగర్ డ్యాం ఏఈ కృష్ణయ్య, విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు

కోట రమేష్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో యువజన సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ పరీక్షలు వెంటనే వాయిదా వేయాలన్నారు. గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులను పెంచాలని కోరారు. గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ నుండి ఇప్పటివరకు అనేక ఖాళీలు ఏర్పడ్డాయి. కావున ప్రభుత్వం నేటి వరకు ఉన్న ఖాళీలు అన్నిటిని భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా నిరుద్యోగులు కోరిక మేరకు డీఎస్సీ పరీక్ష కూడా కొంత సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది నీళ్ల, నిధులు, ఉద్యోగాల కోసం కావున ప్రభుత్వం ఉద్యోగాల కల్పన కోసం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వెంటనే జాబ్ కాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, డివైఎఫ్‌ఐ నాయకులు నాగయ్య, మహేష్, యువరాజ్, దోష పాటి నవీన్, వర్షిత్ కుమార్, చందు, తరుణ్, నరేందర్ పాల్గొన్నారు.

సిటీ బస్సులను చిట్యాల వరకు నడపాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల నుండి హైదరాబాద్ వెళ్ళుటకు విద్యార్థులకు, వ్యాపారస్తులకు సరైన సమయంలో ఆర్టీసీ బస్సు లు రాక ప్రయివేట్ వాహనాల కోసం ఎదురుచూస్తూ ప్రమాదాలకు గురవుతుని, సిటీ బస్సులను చిట్యాల వరకు నడిపించాలని బీజేపీ జిల్లా నాయకులు చికిలం మెట్ల అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు పడే ఇబ్బందులను గుర్తుంచుకొని ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం దిల్‌షుక్‌నగర్ నుండి చౌటుప్పల వరకు నడిచే 555 నెంబర్ గల ఆర్టీసీ బస్సులను చిట్యాల వరకు పొడిగించాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు నిరుత్సాహ పడొద్దు

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చండూరు



బీఆర్ఎస్ అధికారంలో లేనంత మాత్రాన కార్యకర్తలు నిరుత్సాహ పడొద్దని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలను, చైర్మెన్లకు పూల మాలలు వేసి సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటుందని, నిరుత్సాహనికి లోనుకావొద్దన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు బీఆర్ఎస్ ఎంతగానో కృషి చేసిందన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం 572 కోట్ల రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి పనులను చేపడితే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెడు ఉద్దేశంతో కమిషన్ల కోసం పనులు ఆపుతున్నారని విమర్శించారు. పది రోజుల్లో అభివృద్ధి పనులు మొదలు పెట్టకపోతే నిరసన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పల్లె రవికుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం మాజీ ఎంపీపీ అవారి గీతా శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ గుర్రం మాధవి వెంకటరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, కొత్తపాటి సతీష్, ఎంపీటీసీలు గొరిగె సత్తయ్య, చెరుపల్లి భాస్కర్, కావలి మంగమ్మ ప్రసాద్, పెందుర్తి వెంకటమ్మ, సర్పంచులు మెండు ద్రౌపతమ్మ వెంకటరెడ్డి ,ఇడెం రోజా, పంకేర్ల పద్మ నాయకులు ఉజ్జిని అనిల్ రావు, మధుసూదన్ రావు, బొడ్డు సతీష్, సుదర్శన్ పాల్గొన్నారు.

ఎస్సై ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి



నవతెలంగాణ-నకిరేకల్

పోలీస్ శాఖలో కుల వివక్ష వేధింపుల వల్ల దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంటెపాక కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కిందట తాను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా ఎస్పీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన సరైన సమయంలో స్పందించకపోవడంతో ఇంతటి దారుణం జరిగిందన్నారు. సీఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్స్ కొందరు వేధించిన తీరుతో ఈ ఘటన జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఒంటెపాక నాగార్జున, గడ్డం వెంకన్న, వంటిపాక జమదగ్ని, వంగూరి వెంకన్న, సతీష్, యాదగిరి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : అశ్వరావుపేట ఎస్‌ఐ శ్రీరాములు శ్రీనివాస్ మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయవిచారణ జరిపించాలనికేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లే పరమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోమంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీనివాస్ మృతికి కారణమైన సీఐ , సిబ్బందిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. సీఐ జితేందర్ రెడ్డి వేధింపుల వల్లనే ఎస్సై శ్రీరాముల శ్రీనివాసులు ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు సంబంధం లేని సివిల్ కేసులలో ఎస్సైని ఇన్వాల్వ్ కావాలని సీఐ బలవంతం పెట్టడం వల్లనే ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ



కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా నాయకులు చింత లక్ష్మణ్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మేడి శంకర్ పులిగిల వెంకన్న సుందర్ తదితరులు పాల్గొన్నారు.



సోమయ్య మృతి సీపీఐ(ఎం)కి తీరని లోటు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సోమయ్య మరణం పార్టీకి తీరనిలోటు అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని ఔరవాణి గ్రామానికి చెందిన ఎట్యూరి సోమయ్య (75) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు.సోమయ్య భౌతికకాయాన్ని ఆయన సందర్శించి ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమయ్య 40 ఏండ్లుగా ప్రజా సమస్యల పైన పోరాటం చేశారన్నారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు నిరీడు కృష్ణారెడ్డి, కల్లూరి కంట మహేశ్వరం, కల్లూరి బాలరాజ్ లింగయ్య, తదితరులు ఉన్నారు.

మహిళలను వేధిస్తే చర్యలు తప్పవు

- ఎస్పీ శరత్ చంద్ర పవర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్



మహిళలకు అండగా జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్ చంద్ర పవర్ హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మహిళా, షి టీం పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్‌లను పరిశీలించారు. షి టీమ్ బృందాల పనితీరు,పోలీస్ స్టేషన్ పరిసరాలు,లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కేంద్రంలో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న భద్రతా చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఆకతాయిలు మహిళలను వేధిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. షి టీమ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూన్నాయన్నారు. డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయన్నారు. ఆయన వెంట ఉమెన్ సీఐ కరుణాకర్, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

కేసుల వివరాలు ... చేపట్టిన కార్యక్రమాలు

జూన్‌లో వచ్చిన ఫిర్యాదులు 11, పెట్టి కేసులు 8, రెడ్ హ్యాండెడ్ గా 11 మంది పట్టుకున్నారు. మహిళలు టీజింగ్ కు గురయ్యే 145 ప్రాంతాలను సందర్శించారు.నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు 31, పదిమందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఫిర్యాదులకు సంప్రదించాల్సిన నెంబర్లు మహిళా సమస్యలపై పిర్యాదు చేయడానికి ...నల్లగొండ జిల్లా షి నెంబర్ 8712670235, జిల్లా ఎస్పీ 8712670200, షీ టీమ్ ఇన్‌చార్జి సిఐ కరుణాకర్ 8712670143,మిర్యాలగూడ ఇన్‌చార్జి ఎస్సై కోటేష్ 8096004465, నెంబర్లకు నేరుగా పిర్యాదు చేయవచ్చు.

రహదారులను కమ్మేసిన కంప చెట్లు

రోడ్లకు ఇరు వైపులా ముళ్ల పొదలు ఇబ్బందుల్లో వాహనదారులు

నవతెలంగాణ-పెద్దవూర



గ్రామీణ రహదారులకు ఇరు వైపులా కంప చెట్లు చెట్లు, ముళ్ల పొదలు పెరిగిపోయాయి. ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

మండలంలోని బసిరెడ్డి పల్లి నుండి శిరసన గండ్ల, నాయిన వాణికుంటనుంచి పర్వేదుల, పర్వేదుల నుంచి పోతునూరు, పులిచర్ల నుంచి పోతునూరు, చింత పెల్లినుంచి అలవాల వెళ్లే గ్రామీణ రహదారులు ప్రమాదాలు జరిగి ప్రజలు గాయాల పాలవుతున్నారు. ఈ రహదారుల్లో ప్రమాదకరమైన మూల మలుపులు ఉండడంతో కంప చెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాలసిన పరిస్థితి దాపురించిందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ రహదారుల వెంట, హాలియా పెద్దవూర, మండలాలకు చెందిన స్కూల్ బస్సులు కూడా తిరుగుతున్నాయి. ఎలాంటి ప్రమాదం జరిగిన భయానక పరిస్థితులు సంభవించే అవకాశం వుందిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

ఇదే రహదారిలో పలు ప్రమాదాలు జరిగి 20 మందికి పైగా గాయాల పాలయ్యారు. నాయినవాణికుంట నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్న యువకుడు ఎదురుగా వస్తున్న వాహనాన్ని గుర్తించక ప్రమాదానికి గురై గాయాలయ్యాయి.రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సర్పంచుల పాలన ముగిసి, 5 నెలలు అవుతుంది.గ్రామాల్లో పారిశుధ్యంఅస్త వ్యాస్తంగా ఉంది. రహదారులు వెంట కంప చెట్లుతొలగించకపోవడంతో కంప చెట్లు ప్రమాద భరితంగా పెరిగిపోయి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.ముళ్ళ చెట్లు, కంప చెట్లు తొలగించాలని సంబంధిత అధికారులను వాహన దారులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరతున్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
2
బుధవారం | జులై 10, 2024 | www.navatelangana.com

శిథిలావస్థకు చేరిన మిషన్ భగీరథ ట్యాంకు



నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని అల్వాల్‌పురం గ్రామంలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించడం కోసం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా గ్రామాలలో నీటి ట్యాంకులను 2016 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. నిర్మించి పట్టుమని పది సంవత్సరాలు కూడా కాలేదు. అప్పుడే శిథిలావస్థకు చేరడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మిషన్ భగీరథ నీటి ట్యాంకు పైకి ఎక్కే మెట్ల సువ్వలు తేలి పెచ్చులు ఊడి పడుతున్నాయి. నీటి ట్యాంకు గ్రామంలోని ప్రధాన రహదారిపై ఉన్నది. ఎప్పుడు పెచ్చులు ఊడి పడతాయోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆదర్శ పంచాయతీగా నిలపాలి

- గ్రామపంచాయతీ ఇన్‌చార్జి డిప్యూటీ తహశీల్దార్ కరుణశ్రీ



నవతెలంగాణ-చిలుకూరు

బేతవోలు గ్రామపంచాయతీ మండలంలోని అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని బేతవోలు గ్రామపంచాయతీ ఇన్‌చార్జి డిప్యూటీ తహశీల్దార్ కరుణశ్రీ అన్నారు. మంగళవారం మండలంలోని బేతవోలు గ్రామపంచాయతీకి సంబంధించిన జమా ఖర్చులను సిబ్బంది జీతాలను, అన్ని రకాల బుక్స్‌ను తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన బేతవోలు గ్రామపంచాయతీలో అన్ని పర్ఫెక్ట్‌గా జమ ఖర్చులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, జూనియర్ అసిస్టెంట్ శేఖర్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వీనేపల్లి వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూంల పంపిణీలో.. ట్రబుల్

- ఇండ్లు పూర్తి కాకపోయినా.. 804 మందికి పట్టాల పంపిణీ
- పూర్తయినవి 384 మాత్రమే
- గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు హడావుడిగా తీసిన డ్రా
- గాంధీ నగర్‌లో శిథిలావస్థకు చేరిన ఇండ్లు
- కేసారంలో ఇంకా పూర్తి కానీ ఇండ్లు
- ఇండ్లు కేటాయించాలంటూ లబ్ధిదారుల ఆందోళనలు





నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పంపిణీలో ట్రబుల్ ఏర్పడింది. ఇండ్ల నిర్మాణం పూర్తికాకపోయినప్పటికీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారులు హడావుడిగా లక్కీడ్రా తీసి 804 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేశారు. దీంతో ఆనాడు లబ్ధిదారులు ఎంతో ఆనంద పడ్డారు. కాగా ఇక్కడే వారికి చిక్కు వచ్చి పడింది. కేసారంలో ఫెస్1, ఫెస్2తో పాటు గాంధీ నగర్‌లో ఆనాటి బీఆర్‌యస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టింది. కానీ ఇందులో ఫెస్1లో కేవలం 384 ఇండ్లు మాత్రమే పూర్తి అయ్యాయి. మిగతా ఇండ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులకు ఇండ్ల పంపిణీలో ఇబ్బందులు ఎదురయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పిదాలతో ప్రస్తుత అధికారులు లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయలేక తలలు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో పరిశీలిస్తే.. గత బీఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పట్టణంలో ఇండ్లు లేని నీరు పేదల కోసం 939 ఇండ్లు నిర్మించాలని నిర్ణయించడం జరిగింది. ఇందుకు గాను జగదీష్ రెడ్డి 2017లో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభింప జేశారు. ఇందులో కేసారంలోని పేజ్-1లో 384, పేజ్-2లో 480, గాంధీ నగర్‌లో 75 డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించాల్సి ఉంది. కాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దాదాపుగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 7 వేల మంది అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఇందులో 2,716 మంది అర్హులని రెవెన్యూ ఆఫీసర్లు గుర్తించారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కోడ్ రాకముందే ఆనాడు జగదీష్ రెడ్డి రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో గతేడాది అక్టోబర్ 1న కలెక్టరేట్‌లో డ్రా తీసి 804 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అక్టోబర్ 2న సూర్యాపేటలో జరిగిన సభలో ఆనాటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా కొంతమంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన విషయం తెల్సిందే. ఇక అనంతరం ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఎన్నికలు ముగిసిన తర్వాత ఇండ్లు కేటాయిస్తామని ఆనాడు అధికారులు లబ్ధిదారులకు చెప్పడం జరిగింది. జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయం తెల్సిందే. కాగా ఇటీవలే 804 మంది లబ్ధిదారులు తమకు ఇండ్లు కేటాయించాలని కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కానీ వాస్తవ పరిస్థితి చూస్తే గడిచిన ఆరేండ్లలో కేసారంలోని పేజ్-1లో తలపెట్టిన 384 ఇండ్లు మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన రెండు చోట్ల ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదు. గాంధీనగర్లో 48 ఇండ్ల పనులు ప్రారంభించగా 28 ఇండ్ల పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. 20 ఇండ్లు నేటికీ పిల్లర్ల స్టేజీలోనే ఉన్నాయి. ఇంకా 27 ఇండ్లు పనుల ప్రారంభానికి నోచుకోలేదు. కేసారం పేజ్-2లో నిర్మిస్తున్న 480 ఇండ్ల పనులు ఇప్పటివరకు 60 శాతమే పూర్తయ్యాయి. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఏడాది కింద పనులను ఆపేశారు. దీంతో ఇండ్లు పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులకు ఎలా ఇండ్లు పంపిణీ చేయాలో అర్థం కాక అధికారులు అయోమయానికి గురవుతున్నారు. ఇక కేసారం పేజ్-1లో పూర్తి అయిన 384 ఇండ్లలలో కొన్నింటికి తలుపులు, కిటికీలు సరిగ్గా లేకపోవడంతో పాటు ఇక్కడ వీటికి రక్షణ కొరవడింది. ఈ రకంగా గత ప్రభుత్వం పూర్తికాని ఇండ్ల కోసం లబ్ధిదారులను ఎంపిక చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల లబ్ది కోసం లేని ఇండ్లకు పట్టాలు ఇచ్చి లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేశారనే విమర్శలు నెలకొన్నాయి. కాగా పట్టాలు పొందిన 804 మంది లబ్ధిదారులు తమకు ఇండ్లు కేటాయించాలంటూ ప్రతి రోజు కలెక్టర్,ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కలెక్టర్ కూడా వారికి ప్రజావాణిలో న్యాయం చేస్తామని చెప్పారు. కానీ అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికి పూర్తవుతాయో తేలాల్సి ఉంది.

బిల్లులు రాక కాంట్రాక్టర్లు పనులు ఆపారు: ఆర్&బి డీఈ పవన్ కుమార్

కేసారం, గాంధీనగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. బిల్లులు పెండింగ్ ఉన్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు రాక పనులను మధ్యలోనే ఆపేశారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పటేల్ రమేష్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నివాసంలో పటేల్ రమేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా శాలువా, బొకే లతో సియం ను సన్మానించారు. తనపై ఉంచిన గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని రమేష్ రెడ్డి సీఎంతో పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెంట ఉన్న ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రమేష్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



బడ్డీ కొట్లను తొలగించొద్దని కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మండపం ఏరియా బడ్డీకొట్లను తొలగించి తమను రోడ్డున పడేయవద్దంటూ పలువురు చిరు వ్యాపారులు బడ్డీకొట్ల సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ రమాదేవిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు షేక్ నయీమ్, బొలిశెట్టి కృష్ణయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో మున్సిపాలిటీకి పన్ను చెల్లిస్తూ గత 50సంవత్సరాల నుండి బడ్డీకొట్లు వేసుకొని పేదలు ఉపాధి పొందుతున్నారని ఇప్పటికిప్పుడు వారిని ఖాళీ చేయిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమంది ఈ విలువైనటువంటి స్థలాన్ని ఆక్రమించేందుకు ఇది ప్రభుత్వ భూమి కాదు అని వాక్ఫ్ బోర్డ్‌కు సంబంధించిన భూమి అని తాము లీజుకు తీసుకున్నామంటూ.. తమని ఖాళీ చేయాలి అంటూ వచ్చిన వారిపై ధర్నాలు, పోరాటాలు చేసి ఇంతకాలం ఈ స్థలాన్ని కాపాడుకుంటూ వచ్చామని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలందరి పట్ల దయవుంచి మినీ షాపులను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పాండురంగారావు, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, ఎండి మహమ్మద్, షేక్ దస్తగిరి, వేణుగోపాలరావు, జాఫర్, అబ్దుల్ రహీం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-చివ్వెంల

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలు పేరుతో రైతులను, మెగా డీఎస్సీ వేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శిగ వీరస్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కోడి బండ్లయ్య విమర్శించారు. మంగళవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రైతులకు సకాలంలో రైతుబంధు ఇచ్చి ఎరువులను అందుబాటులో ఉంచారని గుర్తు చేశారు. ఇప్పటివరకు రైతుబంధు వేయకపోవడంతో రైతులు పెట్టుబడికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మోసం చేసిందని అన్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులు పరీక్ష వాయిదా వేయాలని రోడ్డు మీదకు వచ్చి ధర్నా చేస్తున్నారంటే ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి ప్రజలు యువకులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుద్దేటి చిన్న వెంకన్న, అనంతుల ఆంజనేయులు, కోడి రవి, చెరుకు నగేష్, ఎర్రబోయిన శ్రీను, ఎర్ర గుర్వయ్య, శిగ మదార్, శిగ కాషయ్య, నాగరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో ప్రబారి చాడ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన పార్లమెంటరీ స్థాయి ఎన్నిక సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారికి అమలు చేస్తున్న పలు పథకాలు గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేదలకు తెలవటం లేదని కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వాటి వల్ల కలిగే లాభాలు ప్రయోజనాలను వివరించి అర్హులైన వారికి లబ్ధి చేకూరే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి రాష్ట్ర నాయకులు చల్ల శ్రీలతారెడ్డి నియోజకవర్గస్థాయి మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ సన్న బియ్యం ఇవ్వాలి

- సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్



నవతెలంగాణ-సూర్యాపేట

అర్హులైన పేదలందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ప్రతి మనిషికి పది కేజీల చొప్పున ఇవ్వాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలని ఆదుకునేందుకు ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కానీ ప్రభుత్వం ఇస్తున్న దొడ్డు బియ్యం ప్రజలు తినలేక ఇబ్బందులు పడుతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు 14 రకాల నిత్యవసర సరఫరా చేయాలని కోరారు. పట్టణంలో రేషన్ బియ్యం అక్రమంగా వ్యాపారం జరుగుతుందని, వ్యాపారం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో అనేక మందికి రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. పట్టణ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, షేక్ జహంగీర్, మామిడి సుందరయ్య పిట్టల రాణి, శశిరేఖ, జయమ్మ, కప్పల సత్యం తదితరులు పాల్గొన్నారు.



చైర్‌పర్సన్‌గా సుజాత నియామకం..
సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా కాల్వ సుజాత నియామకం పట్ల మండల ఆర్యవైశ్యుల నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను పట్టించుకున్న పాపాన పోలేదని, మొదటిసారిగా రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుతో ఆర్యవైశ్యులకు విద్యా, వైద్య ఉద్యోగాల నియామకాల్లో రిజర్వేషన్లు అందుతాయని, ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, బండారు దయాకర్, ఈగల లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, పోలవరపు సంతోష్, ఓరుగంటి అంతయ్య, సత్యనారాయణ, బండారు నాగన్న, తల్లాడ శ్రీను, తల్లాడ కేదారి, తల్లాడ బిక్షం, తల్లాడ శ్రీహరి, రాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచండి: డీపీఓ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ ఆదేశించారు. మండలంలోని నెమ్మికల్ గ్రామంలో ఉన్న పశువుల సంత పరిసరాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంత సమీపంలోని వీదుల్లో అపరిశుభ్ర పరిస్థితిని చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అంతకు ముందు గ్రామంలో మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండి. హసీం, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని గట్టికల్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మోరపాక మల్లయ్య(98) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. వారి పార్థీవ దేహానికి జిల్లా కమిటీ సభ్యుడు దండా వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మల్లయ్య మృతి పట్ల గ్రామ కార్యదర్శి రాచకొండ సైదులు కమిటీ మెంబర్స్ గుండు అబ్బయ్య, గుండు లింగయ్య, చిన్న లింగయ్య, రంగు పూలమ్మ, గుండు బుచ్చమ్మ, గుండు రమేష్ మడ్డి పెద్దబ్బయ్య, మద్దికుంట్ల బిక్షం నివాళులర్పించారు. మృతుడు మల్లయ్యకు భార్య ముగ్గురు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు.

ఇంటింటికి మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారని గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రజలకు పండ్ల మొక్కలు, పూల మొక్కలు, ఇంటి ముందు నీడ కోసం మొక్కలు పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజుల చూపు ఉత్తమ్ దంపతుల వైపు

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు పంట పండించుకోవడం కోసం వర్షం కోసం ఏ విధంగా అయితే ఆకాశం వైపు చూస్తున్నారో అదేవిధంగా ముదిరాజులు సమస్యల పరిష్కారం కోసం ఉత్తమ్ దంపతుల వైపు చూస్తున్నారు అని ముదిరాజ్ రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలలో మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి గెలుపు కోసం ముదిరాజ్ కులస్తులు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. నియోజకవర్గంలో ముదిరాజులను ఓటు బ్యాంకు గానే వాడుకున్నారు. ఇంతవరకు ఎటువంటి పదవులు కూడా మా కులస్తులకు అందించలేదని ఆయన అన్నారు. ముదిరాజులకు నామినేటెడ్ పోస్టులను ఇవ్వాలని కోరారు. అందుకే మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సీజనల్ వ్యాధుల పట్ల ముప్పు పొంచి ఉన్నందున ప్రజలు అప్రమతంగా ఉండాలని డిప్యూడీ డీఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ మరియు లక్కవరం గ్రామాలలో స్పెషల్ డ్రైడే ఫైర్రత్రం మందు పిచికారీ కార్యక్రమాలు అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో దోమల వ్యాప్తి జరిగి డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజలు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని, కూలర్లు, టైర్లు, పగిలిన కుండలు, జాడీలు, నీటితొట్లలో ఓవర్ హెడ్ ట్యాంకుల్లో దోమలు వృద్ధి చెందుతాయని ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైవేను పాటించి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని అన్నారు. ప్రజలు దోమతెరలు వాడటం శరీరాన్ని పూర్తిగా కప్పి విధంగా దుస్తులు ధరించడం ఓడోమస్, జెట్ కాయల్స్ వాడడం వలన దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత, సీహెచ్ఓ పద్మ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, సూపర్వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఎల్‌టి రమేష్, విజయశ్రీ, ఝాన్సీ, వరలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ



నవతెలంగాణ-సూర్యాపేట

సీజనల్ వ్యాధుల దరిచేరకుండా ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ అన్నారు.సఫాయి అప్నావో, బిమారీ భగావో(పరిశుభ్రతను పాటించండి, వ్యాధులను తరిమికొట్టండి) కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ నగర్‌లో మున్సిపాలిటీ సిబ్బంది, స్వచ్ఛ వాలంటిర్ల సహకారంతో పబ్లిక్ టాయిలెట్‌లు చుట్టుపక్క పరిసరాలు శుభ్రపరిచిన అనంతరం ఆమె మాట్లాడారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయిల్ బాల్స్ వేస్తూ సీజనల్ వ్యాధుల దరిచేరకుండా పరిశుభ్రతను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకునేలా ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్, జ్యోతి శ్రీవిద్య కర్నాకర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, జవాన్ కొండేటి వెంకన్న, మల్లేష్ స్వచ్ఛ వాలంటీర్లు పాల్గొన్నారు.

సంత వేలంపాట వాయిదా

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం 2024-25 సంవత్సరానికి సంబంధించి సంత బహిరంగ వేలం తైబజార్, మేకల, గొర్రెల సంత బహిరంగ వేలంపాట మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ మేరకు మేకల సంత వేలం పాటకు కాంట్రాక్టర్ నిమ్మల కృష్ణ రూ.2.1 లక్షలకు పాట పాడారు. తైబజార్‌కు కాంట్రాక్టర్ గిలకత్తుల రమేష్ రూ. 3.1 లక్షలకు వేలంపాట పాడారు. ప్రభుత్వ ధర రానందున వేలంపాట వాయిదా వేయడం జరిగిందని తిరిగి ఈ నెల 19న ఉదయం 11 గంటలకి వేలంపాట నిర్వహించబడునని, కొత్తగా వేలం పాటలో పాల్గొనేవారు ఈనెల 18 గురువారం రోజు సాయంత్రం ఐదు గంటల వరకు డీడీలు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించి వేలంపాటలో పాల్గొనవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ఎం.రామ దుర్గారెడ్డి తెలియజేశారు.

ఘనంగా సీత్లా భవానీ పండుగ

నవతెలంగాణ-తిరుమలగిరి

బంజారాల అరాధ్య దైవం సీత్లా పండుగను తిరుమలగిరి మండలంలోని వివిధ గిరిజన తండాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుమలగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మిలాల్, రాములు నాయక్, మోహన్ నాయక్, కిస్టు నాయక్ రవి నాయక్ గిరిజన సోదరులకు సోదరిమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్య వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు భూక్యా పరదేశ్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి లంబాడి ఐక్య వేదిక అధ్యక్షులు జహీందర్ నాయక్ మరియు గణేష్ నాయక్ భోజ్య నాయక్ మాత్య నాయక్, వినోద్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..



తుంగతుర్తిలో..

తుంగతుర్తి : మండల కేంద్రంలోని సూర్యతండా గ్రామ పంచాయితీలో మాజీ సర్పంచ్ లకావత్ యాకు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం సీత్ల భవాని పండుగ ఘనంగా నిర్వహించారు. వివిధ రోగాల బారినపడి చనిపోతున్న పశుసంపదను కాపాడాలని కోరుతూ గిరిజనులు సప్త మాతృకలు అయినా (ఏడుగురు దేవతలు) మేరామ, తొల్జా, మంత్రాల్, కేంకాలి, హీంగ్లా, ధ్వాళ్యగర్, సిత్లా దేవతల్ని పూజించే సంస్కృతి గిరిజనులు పునర్వసు కార్తెలో మొదటి లేదా రెండవ మంగళవారం జరుపుకుంటారు. నైవేద్యంగా ఘుగ్రి ఒక రోజు ముందు నాన బెట్టిన (జొన్నలు, పప్పు ధాన్యాలు) పెళ్లి కాని గిరిజన యువతులు సమర్పించి మొక్కులు చెల్లించిన తరువాత గొర్రె పోతులను గ్రామ గిరిజన పెద్దలు జర్దా పట్టించి బలి ఇస్తారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు లాకవాత్ రెడ్యా నాయక్, భిక్షం, యాదగిరి, శ్రీను, రమేష్, రాంధాన్, యాదగిరి, రవి, శక్రు, రాము, బుజ్జి, సోనా, జమ్మ, సరోజ, రజిత పాల్గొన్నారు.

చింతలపాలెం : మండల వ్యాప్తంగా సీత్లా భవాని పండుగ సందర్భంగా గిరిజనులు ఉత్సవాలను సంప్రదాయంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ తండా మాజీ సర్పంచ్ అరుణ శీను నాయక్, కొత్తగూడెం మాజీ సర్పంచ్ బుక్యా లక్యారాం, ఎర్రకుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి హుస్సేన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, ఆయా తండాల పెద్దనాయక్‌లు, తండాల చిన్ననాయక్‌లు, తండా పూజారులు, తండాల పెద్దలు, చిన్నలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో..

మునగాల : మండలంలోని ఈదులవాగు తండాలో మంగళవారం శీత్లా భవానీ పండుగను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారీ లక్యా నాయక్, శివాజీ, లక్ష్మన్, రాజు, వెంకన్న, సీతారాములు, సైదులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | జులై 10, 2024 | www.navatelangana.com

పీర్లపండుగకు సౌకర్యాలు కల్పించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలో మొహర్రం (పీర్లపండుగ) సందర్భంగా వీధి దీపాలు, మంచినీరు, శానిటేషన్ మొదలగు సౌకర్యాలు కల్పించుట కోసం ఈ రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి, మున్సిపల్ చైర్మెన్‌కు శియా ముస్లింలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణములో గల ప్రతి పీర్ల కొట్టం(అషురానా) వద్ద శానిటేషన్, వీధి దీపాలు, మంచినీరు, వీధి దీపాలు మొదలగు సౌకర్యాలు ఏర్పాటు చేయించాలని కోరారు.పట్టణంలోని ఖాజిమహాల్లాలో 21వ వార్డు) గల బీబీ-కఅలావా పీర్లకొట్టం గల రోడ్డుమీద గల గుంతలను పూడ్చివేయించాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో శియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రజా హుస్సేన్. ప్రధాన కార్యదర్శి కాల్బ్ హుస్సేన్. అద్నన్ ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని టేకులసోమారంకు చెందిన పీఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత పడమటి నరేందర్‌రెడ్డి సౌజన్యంతో గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని పుట్టిన ఊరికి, కన్నవారికి మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిట్ట రామకృష్ణారెడ్డి, రాజమల్లు, బాలనర్సింహ, నర్సింహా, పరమేష్, ఎల్లస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశం నిర్వహించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



నాలుగునెలల కాలం నుండి మున్సిపల్ సమావేశం నిర్వించడం జరగలేదని,ఎన్నికల కోడ్ ఎత్తివేసి కూడా నెల రోజులైందని, వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశ ఎజెండాలో అన్ని వార్డులకు సంబంధించి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రతి వార్డుకు పార్టీలకతీతంగా నిధులు కేటాయించి భువనగిరి పట్టణఅభివృద్ధికి సహకరించాలన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో పట్టణ అధ్యక్షులు ఏవీ.కిరణ్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్స్ ఖాజాఅజీముద్దీన్, దిడ్డికాడి భగత్, పంగరెక్కస్వామి, కోఆప్షన్ సభ్యులు అఫ్జల్, నాయకులు చెన్నమహేశ్, కుశంగల రాజు, తుమ్మల పాండు ఉన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుధాకర్

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన ఎనగండ్ల సుధాకర్‌ను యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి నియామకపత్రం మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభంఅనిల్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా రాములుగౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి పట్టణ శివారులోని రాయగిరిలో సహృదయ అనాథవృద్ధాశ్రమంలో మంగళవారం బత్తిని రాములుగౌడ్ (స్వామి) పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబసభ్యులు ఆధ్వ ర్యంలో సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న 51 మంది అనాథవృద్ధులకు, మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాములుగౌడ్ కుటుంబసభ్యులు, అభి మానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమం లోని వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు బత్తిని వినోద, బత్తిని వాసవి శ్రీధర్‌గౌడ్, భక్తులు ఆకులశ్రీను, పెరుమెల్లి తిరుమలేష్, కోల వెంకటేష్‌గౌడ్, పాకజహంగీర్, బత్తినివెంకటేష్, ఉపేందర్, సంతోష్, వెలిమినేడు వెంకటేష్, డీజే రవికిరణ్, సంస్థ వ్యవస్థాపకుడు బుషపాక శివకుమార్,ఆశ్రమ నిర్వాహకులు సంతోష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలను అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

వీఆర్ఏల విషయంలో 61 సంవత్సరాలు పైబడిన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు అమలు చేసి కుటుంబాల ఆదుకోవాలని, 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల కుటుంబ సభ్యులు మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు.ఈ సందర్భంగా రాజపేట మండలంలోని పలువురు విలేకర్లతో మాట్లాడారు. 81, 82 జీవో ప్రకారం 3797 మంది 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల కుటుంబసభ్యులు ఉన్నారన్నారు.గతేడాది నవంబర్ 21వ, తేదీ హైకోర్టు బెంచ్ ఉత్తర్వుల ప్రకారం జీవో 81 స్టే ఎత్తి వేశారని చెప్పారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఎర్ర గోకుల లావణ్య, జస్వంత్ తదితరులు ఉన్నారు.

ఎంపీటీసీకి సన్మానం

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో ఎంపీటీసీగా పదవి విరమణ పొందిన బొద్దుల మౌనిక నగేష్ కుమార్‌ను మంగళవారం గ్రామ పంచాయతీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఐదేండ్ల కాలంలో గ్రామ అభివృద్ధికి చేసిన కృషిని, సమస్యల పరిష్కారానికి చూపిన చొరవను కొనియాడారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ మాధవి మాట్లాడుతూ మౌనిక రాజకీయాలకు కొత్త అయినప్పటికీని ప్రతి జనరల్ బాడీలో సమస్యలపై పోరాడుతూనే ఉండేదన్నారు.ప్రతి డిపార్ట్మెంట్ లో గల సమస్యలపై వారిని నిలదీసేదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మౌనిక మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు, సహకరించిన అధికారులకు గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పవన్, మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ ఏ ఓ మాధవి, పంచాయతీ సెక్రెటరీ బిర్రు పవన్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌ది నయవంచన పాలన

- **డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి**

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ నయవంచన పాలన కొనసాగిస్తుందని డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజాపేట మండలంలోని చలిమిడి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ రాష్ట్రంలో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడు తుందన్నారు. ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు.6 గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని తెలిపారు. వర్షాకాలం ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటికీ రైతు భరోసా ఇంతవరకు రైతులకు అందించ లేదన్నారు.రైతులకు రైతుబంధు ఇవ్వక, సకాలంలో రుణాలు అందజేయకపోవడంతో వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ చింతలపూడి భాస్కర్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ కాకల ఉపేందర్, మాజీ జెడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సందిల భాస్కర్‌గౌడ్, మదర్‌డెయిరీ డైరెక్టర్ వెంకట్రాంరెడ్డి, సట్టు తిరుమలేష్, మధుసూదన్‌రెడ్డి, ధర్మారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గుంటికృష్ణ, బాలలక్ష్మి, రేగి సిద్ధులు, గోపాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రమోద్‌సింగ్, ఆకిరెడ్డి నర్సింహులు, జస్వంత్, నరేందర్, రాజు, సిద్ధిరాములు, కనకయ్య, మోత్కుపల్లి నవీన్, బిల్ల కుదురు, రాజు, గజ్జల రాజు పాల్గొన్నారు.

10న కార్మిక డిమాండ్స్‌డేను జయప్రదం చేయండి

- **సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు**

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



దేశవ్యాప్తంగా 10 తేదీన జరిగే కార్మికుల డిమాండ్స్ డేను కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు పిలుపునిచ్చారు.సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్లకు,ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న స్కీంలన్నింటిని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి చూస్తున్నారని విమర్శించారు.కార్మిక వర్గం ప్రయోజనాలను పూర్తిగా విస్మరించినారని ఐసీడీఎస్ ఎన్‌హెచ్ఆర్ మిడ్ డే మీల్ గ్రామీణ ఉపాధి హామీ చట్టాం లాంటి స్కీములకు బడ్జెట్ కేటాయించకుండా నిర్వీర్యం చేస్తుందన్నారు.పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు ఉద్యోగ భద్రత,కార్మిక చట్టాలు, కనీస వేతనాలు అమలు చేయకుండా పెట్టి చేయించుకుంటున్నదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వర్ రమాకుమారి,నాయకులు లక్ష్మి, హేమలత, కుష్మలలితలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీడబ్ల్యూజేఎఫ్ ముందంజ

- **టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య**

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ముందంజలో ఉందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య



అన్నారు.మంగళవారం భువనగిరి పట్టణంలోని పాత బస్టాండ్‌లో గల టీఎన్జీవో భవనంలో యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్య జీవితంలో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తు ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉన్న జర్నలిస్టుల జీవితాల్లో మాత్రం అంధకారం మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇంటి స్థలం ఉన్న వారికీ ప్రభుత్వం ఇస్తామన్న రూ.5 లక్షల ఆర్థికసాయం పథకాన్ని జర్నలిస్టులకు వర్తింప జేసి ఇళ్ల నిర్మాణానికి సహకరించకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా ద్వారా సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ,రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇన్‌చార్జి రాంచందర్, రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద ,జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల జలంధర్,జిల్లా ఉపాధ్యక్షులు మొరిగాడి మహేష్,ఎల్లబోయిన శ్రీహరి, పాకజహంగీర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు అంజయ్య, దుగోజు నాగాచారి, సహాయ కార్యదర్శి చింతల రాజు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకందారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ**

నవతెలంగాణ-చౌటుప్పల్

గొర్రెల పెంపకందారుల సమస్యలను పరిష్కరించి, పెంపకందారులను ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా డిమాండ్‌చేశారు.మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో కొండె శ్రీశైలం అధ్యక్షతన సంఘం మండలకమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి నర్సింహా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఏడు నెలలు గడుస్తున్నా గొర్రెల పంపిణీ పథకంలో అవినీతి జరిగిందనే సాకుతో ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం నిలిపివేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల దొంగతనాలు పెరిగాయని, కుక్కల దాడిలో జీవాలు చనిపోయి పెంపకందారులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉచితంగా గొర్రెల భీమా పథకం గతంలో దరఖాస్తు చేసుకున్న వారందరికి ఉచిత గొర్రెల పథకం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. పశువైద్య హాస్పిటల్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఇళ్లు లేని పెంపకందారులకు ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలపై ఆగస్టు 8న చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు భీమనగోని బాలరాజు, గడగోటి జంగయ్య, గుణమోని అయిలయ్య, ఏనుగుల యాదయ్య, అరిగె బీరప్ప, కడగంచి చలమందరాజు, మల్లయ్య, నర్సింహా, రాములు, వెంకటేశం పాల్గొన్నారు.



ప్రజల సమస్యలను పరిష్కరించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలో గ్రామాల్లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కారం చేయకపోతే తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు హెచ్చరిం చారు.సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం బ్రహ్మచారి అధ్యక్షతన మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ పార్టీలు మారిన ప్రభుత్వాలు మారిన ప్రజాసమస్యలు మాత్రం గ్రామాలలో ఇక్కడ వేసిన గొంగడి లాగే ఉన్నాయని మండిపడ్డారు.పార్టీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజా సమస్యల పైన పరిశీలన చేయడంతో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.వెంటనే ప్రభుత్వం అధికారులు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం



, బ్రహ్మచారి, లక్ష్మయ్య, నరేశ్, పున్నమ్మ, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించాలి

- **ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్**

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకర్లతో మున్సిపల్ మాజీ చైర్మెన్లు పెంట నర్సింహ,ఎనబోయిన అంజనేయులుతో కలిసి మాట్లాడారు. ముదిరాజ్‌లను బీసీ-డి నుండి బీసీ ఏలోకి మార్చాలన్నారు.ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు మంజూరు చేయాలని కోరారు.చెరువులు, కుంటలపై ముది రాజ్‌లు,బెస్తలకు సంపూర్ణహక్కు కల్పిస్తూ చట్టం చేయాలన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాలు 75 శాతం సబ్సిడీతో మంజూరు చేయాలన్నారు. ఈ సమస్యలపై ఈ నెల 15 నుండి 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లో తహసీల్దార్లకు వినతిపత్రం అందజేయాలని కోరారు.ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపాటి బాలయ్య, నాయకులు ఇట్టబోయిన గోపాల్, ఎనబోయిన జహంగీర్, ఉడుత భాస్కర్, ఇండ్ల వెంకటేష్, చిన్న కృష్ణ, మెడబోయిన సాయి, తుమ్మల నగేష్ పాల్గొన్నారు.





రఘునాథపురం బృందానికి ఘన సత్కారం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర భజన మండలి బృందాన్ని శనివారం రాత్రి రాజపేటలో ఘనంగా సత్కరించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు భక్తి పాటలు పాడగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయ నిర్వాహకులు చేనేత శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. బాబురావు ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని రఘునాథపురం శ్రీవెంకటేశ్వర భజన మండలి బృందం నిర్వహించారు. ఇటీవల జరిగిన లక్ష లక్ష్మీ గణపతి విభూది ప్రసాదాన్ని అందజేశారు. దాత నల్ల శేఖర్ పద్మ దంపతులు భజన బృందానికి పెన్నులు అందజేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం బృందం బాబురావు, పాండు, వెంకటేష్, ఉపేందర్, బెజగం, లింగమూర్తి, శ్రీనివాస్, సంతోష్, సిద్ధులు, శివరాజు, వెంకటేష్, గణేష్,హరినాథ్, నగేష్, శ్రీనివాస్, వివేక్, నాగభూషణం లను బిర్రు సుదర్శన్, ఆడెపు శేఖర్, నంగునూరు రాజు, బెజగం చంద్రశేఖర్, నంగునూరు సోమయ్య నాళ్ళ శేఖర్, చిన్నం చంద్రశేఖర్, ఉప్పల రమేష్ తదితరులు సత్కరించారు. తీర్థ ప్రసాద వితరణ, ఆశీర్వచనం చేశారు.

సీబీఎస్ క్యాంప్ ఏర్పాటు

నవతెలంగాణ-భువనగిరి



ఎన్‌జీవో సమస్త వైఆర్‌జి కేర్ ఎల్‌డబ్ల్యూఎస్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అమ్మపురం గ్రామంలో సీబీఎస్ క్యాంప్ మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా భువనగిరి ఏరియా హాస్పిటల్ ఐసీటీసీ కౌన్సిలర్ ముత్యాలు ల్యాబ్ టెక్నీషియన్ నరసింహ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హన్మాపురం ఏఎన్ఎంలు ఆశాలు జోన్ 1 సూపర్వైజర్ జయకుమార్, భువనగిరి క్లస్టర్ లింక్ వర్కర్ మేడి ముకుంద పాల్గొన్నారు.

వడ్డెర బస్తీలో బ్లీచింగ్ ఫౌడర్ పిచికారి

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు పురపాలక సంఘం 6వ వార్డు వడ్డెర బస్తీ ఏరియాలో మోరిల వెంబడి బ్లీచింగ్‌ఫౌడర్ పురపాలక సిబ్బంది మంగళవారం పిచికారీ చేశారు. జూన్ మూడవ తేదీ నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన పురపాలక సంఘం కమిషనర్ లక్ష్మి త్వరలోనే అన్ని వార్డులలో పంగింగ్ బ్లీచింగ్ చల్లి ఎలాంటి విషజ్వరాలు ప్రబలకుండా చూస్తామని తెలిపారు. నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్త పై ప్రజలలో చర్చ జరిగింది. పురపాలక సంఘం అధికారులు స్పందించారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌గా నూతనంగా నియమింపబడ్డ నాగరిగారి ప్రీతంను హైదరాబాదులో భువనగిరికి చెందిన యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రీతం మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందజేసి, ఎస్సీల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ భువనగిరి మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు నోముల తరుణ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చేగూరిబాలు, మండల కార్యదర్శి లకావత్ సురేష్, నాయకులు కొండమడుగు శ్రీనివాస్, బొల్లేపల్లి తుకారం, బోయ శివ పాల్గొన్నారు.



రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మండల కిషోర్ మోర్చా అధ్యక్షులు పడమటి మాణిక్యంరెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పడమటి జగన్మోహన్‌రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ కాలభైరవ,తాడూరి రాజ్‌కుమార్, వై.వెంకటేశ్ పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి:రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సురికంటి భూపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్ ,రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ , మండల అధ్యక్షులు గుండ్లరాజు యాదవ్,పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహెస్, ప్రధాన



భూదాన్‌పోచంపల్లి

బాధ్యతలు స్వీకరించిన సీఐ



నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం సీఐగా కె.కొండల్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ శ్రీనివాస్‌రెడ్డి IG కార్యాలయానికి బదిలీ కావటంతో హైదరాబాదులో వెయిటింగ్‌లో ఉన్న కొండల్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేస్తామన్నారు. సీఐకి పలువురు అభినందనలు తెలిపారు.

పాస్టర్ ఫెలోషిప్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి నియోజకవర్గం ఫాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని సుందర య్యనగర్ క్రీస్తు సంఘ ప్రార్థనా మందిరంలో మందుల బాబురావు, విపి డానియల్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. కంప్లీట్ చైర్మన్ గా పరంజ్యోతి, ఉపాధ్యక్షులుగా బి.సుధీర్, ప్రధాన కార్యదర్శిగా గాజుల రమేష్, కన్వీనర్‌గా ఆశీర్వాదం,ఎలక్షన్ కమిటీ చైర్మన్ గా స్వామి దాసు, గౌరవ సలహాదారులుగా అనోకు, పురుషోత్తం, సీమోను, జయరాజు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు తొమ్మిది మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 13,14,15 తేదీలలో నకిరేకల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఆ తరగతులను జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు సమాజ మార్పు కొరకు ఉపయోగపడతాయన్నారు ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులో జిల్లావ్యాప్తంగా 200 విద్యార్థి ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు ఈ తరగతులు విద్యార్థులు ఎదుర్కునే సమస్యలపై భవిష్యత్తు ఉద్యమాలకు కార్యచరణ రూపొందిస్తారన్నారు రాష్ట్ర ప్రభుత్వం గతంలో బకాయిలో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని కోరారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్, నాయకులు నరసింహ, హుస్సేన్, సిపాయి, రవి, అనిల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆదవిదేవులపల్లిలో ..పేద గిరిజన విద్యార్థులకు విద్యను ప్రభుత్వం దూరం చేస్తుందని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్ ఆరోపించారు. మంగళవారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలం బంగారు కుంట తండా గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు చదువుకోవడానికి గిరిజన విద్యార్థులు వస్తున్న ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల ప్రాథమిక పాఠశాల తాళం వేస్తున్న దుస్థితి నెలకొందన్నారు. గత సంవత్సరం ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను కొన్ని కారణాలవల్ల సస్పెండ్ చేశారన్నారు. ఈ విద్యా సంవత్సరం ఉన్న ఉపాధ్యాయులు ట్రాన్స్‌పర్‌లో వేరే స్కూల్ వెళ్ళిపోవడం వల్ల బంగారు కుంటతండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని బంగారు కుంట తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయుల నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల కార్యదర్శి వీరన్న మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మనీ నాయక్ నాయకులు అనిల్, కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

పెద్దవూర : ఈనెల 13,14,15 తేదీల్లో నకిరేకల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేశ్ కోరారు. మంగళవారం స్థానిక పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శాస్త్రయ విద్యా విధానం కోసం అందరికీ సమాన విద్యా కావాలని భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, శివాని, కావ్య, రాజేష్, చందు, సాయి, నాగ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఉపాధి హామీ పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ డిమాండ్ చేశారు. మంగళవారం జి చెన్నారం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలతో నల్లగొండ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఉపాధి హామీ పనిచేసిన కూలీలకు డబ్బులు నేటికి రాలేదని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉపాధి హామీ డబ్బులు ఇతర పనులకు ఉపయోగించి పనిచేసిన కూలీలకు డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ బిల్లును విడుదల చేయాలని డిమాండ్ చేసినారు.



ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొల్లు రవీంద్ర కుమార్, కట్ట అంజయ్య, శాఖ కార్యదర్శి మారగోని అంజయ్య, ఉప్పునూతల శంకరయ్య, రాంబాబు, శంకరమ్మ పార్వతమ్మ, జిల్లేపల్లి పుల్లయ్య, అండాలు, పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన బింగి వీరయ్య ,అంబారిపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ మొలుగురి యాకూబ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వారిద్దరికి రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం చేయగా బీఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అయితగోని వెంకన్న, కట్ట వెంకటరెడ్డి, దుబ్బ వెంకన్న, మామిడి రమేష్, పనికర కమలాకర్, రాచకొండ గణేష్, తీగల వెంకన్న, మాగి రవి, నారగోని వీరయ్య, సామ యాదగిరిరెడ్డి, చలకాని యాదయ్య, మొలుగురి నరసింహ, వంగూరి మారయ్య, మొలుగురి దేవదానం, ఒంగోలు ములుగురు, వంగూరు శివ, మొలుగురి చిన్ని, వల్లాల గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్లపల్లి రవీందర్, ఎడ్ల శేఖర్‌రెడ్డి, సత్తిరెడ్డి, పాల్గొన్నారు.

ప్రతి పౌర్ణమి రోజు అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

- డిపో మేనేజర్ డి .సురేందర్

నవతెలంగాణ-సూర్యాపేట



తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల (తిరువణ్ణామలై) గిరి ప్రదక్షిణకు వెళ్లాలనుకునే భక్తుల సౌకర్యార్థం ప్రతి నెల పౌర్ణమి రోజుకి సూర్యాపేట డిపో నుండి స్పెషల్ బస్సును ఏర్పాటు చేసినట్లు టీజీయస్ ఆర్టీసీ సూర్యాపేట డిపో మేనేజరు డి.సురేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న పౌర్ణమిని పురస్కరించుకుని జులై 19 శుక్రవారం రోజు రాత్రి 8 గంటలకు సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి సూపర్ లగ్జరీ బస్ బయలు దేరుతుందని పేర్కొన్నారు. జులై 20వ తేదీ శనివారం ఉదయం కాణిపాక చేరుకొని అక్కడ వరసిద్ధి వినాయకుని దర్శనం చేసుకున్న తర్వాత సాయంత్రానికి గోల్డెన్ టెంపుల్‌కు చేరుకొని సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకొని చివరకు రాత్రి 12 గంటల్లోపు అరుణాచలం కు బస్ చేరుకుంటుందని ఆయన వివరించారు. జులై 21న ఆదివారం తెల్లవారు జామున గిరి ప్రదక్షిణ చేసుకొని మధ్యాహ్నంలోపు తిరువన్నామలై నవ శివలింగాల దర్శనం చేసుకొంటారని తెలిపారు. అదే రోజు సాయంత్రం 5 గంటల సమయంలో తిరుగు ప్రయాణమై మరుసటి రోజు జులై 22 సోమవారము రోజు ఉదయం 9 గంటలకు సూర్యాపేటకు చేరుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒక్కొక్కరికి టిక్కెట్ ధర రూ.4 వేలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సూర్యాపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటి నుండి ప్రతి నెల పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్ సర్వీస్‌ను నడుపనున్నట్లు తెలిపారు. మందస్తు రిజర్వేషన్ సీట్ల సౌకర్యం కూడా ఉందన్నారు. స్పెషల్ యాత్ర బస్సుల బుకింగ్ కోసం ఇంచార్జ్ గరిణె.ఏకాంబరము-7382836177, 9951613278 నెంబర్‌లలో సంప్రదించాలని పేర్కొన్నారు. ఇంకా మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ 9032153066, డిపో మేనేజరు 7989225791 సెల్ నెంబర్‌లలో సంప్రదించవచ్చని తెలిపారు.

సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

2024-25 సంవత్సరానికి షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ హైద్రాబాద్‌లో నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ మెయిన్స్(పదినెలల రెసిడెన్షియల్) ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ నవీన్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 మందిని రాత పరీక్షల ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. డిగ్రీ ఉతీర్ణులైన అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా జులై 10 లోగా www.tsstudycircle.co.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఈనెల 21న హైదరాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 040-23546552, 9396621492 సంప్రదించాలన్నారు. హైదరాబాద్లో ఉన్న రాష్ట్ర స్టడీ సర్కిల్ నందు ఈ సంవత్సరం ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారై ఉండి, రూ.3 లక్షల కన్నా తక్కువ తల్లి తండ్రుల వార్షిక ఆదాయం గల ఎస్సి, ఎస్టీ, బీసీ (బిసి-ఇ పిడబ్ల్యుడి)లకు చెందిన ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనము వసతితో కూడిన పది నెలల కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ఆరెగూడెం ఎస్సీ,బీసీ కాలనీల్లో అండర్‌డ్రెయినేజీ మోరీలు నిర్మించాలి

నవతెలంగాణ-మోటకొండూర్

మోటకొండూరు మండలం ఆరెగూడెం గ్రామంలో బీసీ,ఎస్సీ కాలనీల్లో మోరీలు లేక మురుగునీరు వీధుల్లో ప్రవహిస్తుందని, తద్వారా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, వెంటనే ప్రభుత్వ అధికారులుస్పందించి అండర్‌డ్రయినేజీ మోరీలను నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, మండలకార్యదర్శి బొలగాని జయరాములు కోరారు. మంగళవారం ప్రజా సమస్యల పరిష్కారానికై సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఇచ్చిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆరెగూడెం సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఆరెగూడెం గ్రామంలో అన్ని వీధుల్లో తిరుగుతూ అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలు పోరుబాట బృందానికి ప్రజలు వివరించారు.గ్రామంలో చాలామంది పేదలకు రేషన్ కార్డులు లేక,57 ఏండ్లు నిండిన వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన విధంగా తమ సొంతజాగాలో ఇళ్లు కట్టుకున్న వారికి ఇస్తామన్న రూ.5 లక్షలను తక్షణమే ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి కొల్లూరు సుధాకర్, మండలనాయకులు కొల్లూరి నగేష్, కొల్లూరురవి, కొల్లూరినాగరాజు, మాజీ వార్డుసభ్యులు కొల్లూరు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెల్వర్తి- అరురు గ్రామాల మధ్య బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

వలిగొండరూరల్ : వెల్వర్తి గ్రామం నుండి అరూర్ వరకు గుంతలమైన నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా వెల్వర్తి గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ వెల్వర్తి గ్రామం నుండి అరూరు వరకు నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణం చేసే అనేకమంది ప్రయాణికులకు రైతులకు తీవ్రమైన ఇబ్బందులను కలిగిస్తుందన్నారు.అనేకమంది ఈ గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారన్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు భువనగిరి ఎమ్మెల్యే స్పందించాలని కోరారు. వెలువర్తి మొగిలి పాక గ్రామాలకు చెందిన అనేకమంది ప్రజలు అరూరు వేములకొండ గ్రామాల్లో బ్యాంకు పనుల నిమిత్తం, ఇతర పనుల కోసం నిత్యం ఈ మార్గం గుండా ప్రయాణం చేస్తుంటారని గుంతలతో ఇబ్బందుల గురవుతున్నారన్నారు. గతంలో ఉన్న అధికారులు స్పందించకపోవడం వల్ల ఈ రోడ్డుకు ఈ పరిస్థితి దాపురించిందన్నారు.ఇప్పటికైనా నూతన ప్రభుత్వం ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. గ్రామంలో ఇళ్లు లేని



పేదలందరికీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్లను మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, మండల కమిటీ సభ్యులు కల్యూరిముత్యాలు,శాఖ కార్యదర్శి కల్యూరి వాసు,కూచుమల్ల కిష్టయ్య,గ్రామ రైతులు ఎడవెల్లి పాపయ్య నర్సింహ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పాడైపోయిన బోరింగుకు మరమ్మతులు చేపట్టాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

రామన్నపేట: రామన్నపేట పట్టణంలోని ఏడవ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, పాడైపోయిన బోరింగ్ ను బాగు చేసి పనిలో పెట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీసభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు.పట్టణంలోని పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురికి కాలువలు అస్తవ్యస్తంగా ఉండి దుర్గంధం వెదజల్లుతూ ప్రజలను అనారోగ్యం బారిన పడేస్తున్నాయన్నారు.వార్డు ప్రజల నీటి అవసరాలు తీర్చే బోరింగు పంపు చెడిపోయిందని,ఆరునెలల కింద పైపులు తీసి ఇప్పటికీ బిగించకపోవడం బాధ్యతారాహిత్యం కిందికి వస్తుందన్నారు. పంచాయతీ అధికారులు వార్డుల పర్యటన పెట్టి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, మండల కమిటీసభ్యులు కల్లూరి నగేశ్, కందుల హనుమంతు, భావండ్లపల్లి బాలరాజు, గోరిగె సోములు, బావండ్లపల్లి సత్యం, కుందూరు వెంకటేశ్వర్లు, తరికొప్పుల వెంకటరెడ్డి, మాంద్ర భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో చెత్తకుండీలను ఏర్పాటు చేయాలి

భువనగిరి అర్బన్ : భువనగిరి బస్టాండ్‌లో డ్రయినేజీ లేక ఆర్టీసీ కాంప్లెక్స్ దుకాణాల నుండి నీరొచ్చి వచ్చిపోయే ప్రయాణికులు దుర్వాసన ఎదుర్కొంటున్నారని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు.స్థానిక పట్టణ కేంద్రంలోని బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిశీలించి మాట్లాడారు.బస్టాండ్ పరిసరాలు అంత కూడా అపరిశుభ్రంగా ఉన్నాయని, బస్టాండ్ పక్కన ఉన్న పెద్దమోరిలో చెట్లు, చెత్తా చెదారం ఉందన్నారు.నీరు బయటకు వెళ్లకుండా అక్కడే నిల్వ ఉంటుందన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ దుకాణాల నుండి డ్రయినేజీ లేకపోవడంతో హోటల్స్ ఇతర షాపుల నుండి నీరు చేరుకొని నిలువ ఉండడంతో బస్టాండ్‌కి నల్గొండ రోడ్‌లో వచ్చే ప్రయాణికులకు తీవ్రమైన దుర్వాసనను వెదజల్లుతుందన్నారు.బస్టాండ్ ప్రాంతమంతా చెత్తతో కూడి ఉందని, బస్టాండ్‌లో చెత్తకుండీలు లేవన్నారు. బస్టాండ్ పరిశు భ్రతగా ఉంచాల్సిన ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.డ్రయినేజీ సమస్యను పరిశీలించి దుర్వాసన రాకుండా చూడాలని, బస్టాండ్‌లో ఇరువైపులా చెత్తకుండీలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ నాయకులు వల్దాస్ అంజయ్య, వనం రాజు,చింతల శివ, ఈర్ల రాహుల్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

బీబీనగర్ : పట్టణ కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ కాలనీ ఏర్పడి 20 ఏండ్లు గడుస్తున్నప్పటికీ కాలనీకి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.కాలనీలో సరైన వీధిలైట్లు, డ్రయినేజీ, సీసీరోడ్లు లేక అధ్వానంగా తయారైందన్నారు.ఇకనైనా అధికారులు స్పందించి కాలనీలో అంగన్వాడీ సెంటర్, రేషన్‌డీలర్ సెంటర్‌ను తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, కాలనీవాసులు జిల్లా ఎల్లమ్మ, సుర కొమురయ్య, ఇరగదిండ్ల ఎల్లమ్మ, దున్నపోతుల ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అద్దె గదుల్లో.. అంగన్వాడీ కేంద్రాలు



- నెలనెల అద్దె కట్టక యజమానులతో ఇబ్బందులు
- భవనాల నిర్మాణం పూర్తి అయ్యేది ఎప్పుడో ?

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అంగన్వాడీ కేంద్రాలు ప్రజలకు ప్రస్తుత కాలంలో అనేక సదుపాయాలను కల్పిస్తున్న నిలయాలు కానీ వాటికి పక్కా భవనాలు లేక అద్దె భవనాలలో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 1,209 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టిక ఆహారం, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పరీక్షలు, రిఫరల్ సేవలు, ఆరోగ్య విద్య, పూర్వ ప్రాథమిక విద్య సేవలను అందిస్తున్నారు. ప్రస్తుతం 49,364 మంది చిన్నారులు ఇందులో 0-6 నెలల లోపు పిల్లలు 4,980 మంది ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల వరకు 28,471 మంది మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వరకు 15,913 మంది పిల్లలు ఉన్నారు. 5,838 మంది గర్భిణీలు, 4,876 మంది బాలింతలు కేంద్రాల నుండి పౌష్టిక ఆహారాన్ని, ఇతర సేవలను పొందుతున్నారు. కానీ అంగన్వాడీల ద్వారా వచ్చే ప్రభుత్వ సేవలను ప్రజలకు అద్దె భవనాలలో ఉండటం మూలంగా కొంత ఇబ్బందుల మూలంగా అందిస్తున్నారు. పక్కా భవనాలను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

306 సొంత భవనాలు

జిల్లాలో 1,209 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా వాటిలో 306 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. 454 అద్దెకు ఉన్న భవనాలు ఉన్నాయి. ఇందులో 449 కేంద్రాలు వివిధ ప్రభుత్వ పాఠశాలలలో కొన్ని గదులలో నడుస్తున్నాయి. మిగతావన్నీ అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 1,008 భవనాలల్లో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు విద్యా పోషకాహారాలు అందిస్తున్నారు. అలాగే 201 అంగన్ వాడి భవనాల నిర్మాణం వివిధ దశలలో కొనసాగుతున్నాయి. సొంత భవనాలు లేకపోవడం కారణంగా, అద్దె భవనాల వల్ల ఇంటి యజమానులతో అంగన్వాడి ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతి నెల సరిగ్గా అద్దె చెల్లించకపోవడం, చిన్నపిల్లల అల్లరితో ఇంటి యజమానుల నుంచి ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ ప్రాంతాలలో అద్దె భవనంలో నడుస్తున్న కేంద్రాలకు రూ.4వేలు,



గ్రామాలలో వెయ్యి రూపాయలు చెల్లిస్తున్నట్లు సమాచారం. ఇవి కూడా ప్రతి నెల రాకపోవడం కారణంగా ఇంటి యజమానులతో అంగన్వాడి ఉద్యోగులు మాటలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, బాలింతలకు, గర్భిణీలకు అద్దె భవనాలు సరిపోవడం లేదు. పట్టణ ప్రాంతాల్లో ఇచ్చే అద్దె కూడా సరిపోవడం లేదు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం ప్రతి గ్రామంలో పక్కా భవనాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అన్ని ఒక్క గదిలోనే..

సొంత భవనాలు లేకుండా కిరాయి ఇండ్లలో నడిచే అంగన్వాడీ కేంద్రాలలో చాలా వరకు ఒకే ఒక గది ఉన్నాయి. ఆ ఉన్న ఒక గదిలోనే విద్యార్థులకు వంట భోజనాలు, విద్యా బోధన, కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యల పరిష్కారానికి సొంత భవనాల నిర్మాణమే శాశ్వత పరిష్కారమని పలువురు తెలుపుతున్నారు.

సొంత భవనాలు వెంటనే నిర్మించాలి: చెరుకు ఏకలక్ష్మి

(అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి)

జిల్లాలో సొంత భవనాలు లేక పిల్లలు బాలింతలు గర్భిణీలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించి వారికి సదుపాయం కల్పించాలని అన్నారు. అలాగే పౌష్టిక కరమైన ఆహారాన్ని అందించి వారి భవిష్యత్తుకు బాటలు కల్పించాలని అన్నారు. అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం లేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి కనీసం వేతనం రూ.18 వేలు చెల్లించాలని అన్నారు.

వైద్య కళాశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఆయన ఎస్ఎల్బీసీ వద్ద నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కళాశాల మొత్తం కలియ తిరుగుతూ కళాశాల ప్లాన్ ను పరిశీలించారు. ఇంకా ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే ముందే సరి చేసుకోవాలని, కమ్యూనిటీ మెడిసిన్ సెంటర్ అవసరమైన హాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొత్త భవనం నిర్మాణం ఆలస్యానికి గల కారణాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకోగా, ఇసుక వల్ల ఆలస్యమైందని తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి భవన నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, సాధ్యమైనంత



త్వరగా భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ప్రత్యేకించి ఈనెలాఖరు నాటికిపూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఇందుకు టిజి ఎంఐడిసి అధికారులతో పాటు, కాంట్రాక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి భవనాన్ని పూర్తి చేసి ఇస్తామని తెలిపారు. ఆయన వెంట ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ నిత్యానంద్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి, ఆయా విభాగాల అధిపతులు, తదితరులు ఉన్నారు.

గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

విద్యాహక్కు చట్టాన్ని అమలుచేసి గుర్తింపు లేని ప్రయివేటు పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి బి. బిక్షపతికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా పరిధిలో ఉన్నటువంటి ప్రతి ప్రైవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి పేద విద్యార్థికి 25 శాతం ఉచితంగా సీట్లను అమలు చేయాలని, అలాగే అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రతి పాఠశాలపై చర్య తీసుకుని వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు పొందుతున్న మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన బైరు రామచంద్రయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి మంచి మంజూరైన రూ.27వేల చెక్కును మంగళవారం తాజా మాజీ సర్పంచ్ ధోనూరు జైపాల్ రెడ్డి అందజేశారు.ఈ నిధులను మంజూరు చేయించడంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ సుర్వి రాజు,చిమిర్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాక అధ్యక్షుడు కేసాని రాజు,కేసాని మల్లయ్య,సుర్వి నరేష్, కేసాని మల్లేష్ యాదవ్, దౌలా గణేష్,బత్తుల జగ్గయ్య,సుర్వి ముత్యాలు,అరుట్ల సాలయ్య,వర్కాల శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

నేడు కార్మికుల డిమాండ్స్‌డే

నవతెలంగాణ-మేళ్లచెరువు

మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నేడు జరగబోయే కార్మికుల డిమాండ్స్‌డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వివిధ రంగాల కార్మికుల సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ రంగాల కార్మిక సంఘం నాయకులు దస్తగిరి, మదార్, సైదులు, గోపిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘర్షణలో గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రెండు రోజుల క్రితం యాదగిరి పల్లి గ్రామంలో జరిగిన ఘర్షణలో గాయపడిన వస్కుల జనార్దన్ (34) చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..కొద్దిరోజుల క్రితం యాదగిరి పల్లి గ్రామంలో ములకలపల్లి సంతోష్, కుంచం విక్రమ్ లు గొడవపడ్డారు. గొడవ విషయంలో గ్రామానికి చెందిన వస్కుల జనార్దన్ అనే వ్యక్తి సంతోష్‌కి సపోర్ట్‌గా మాట్లాడాడు. దీన్ని మనసులో ఉంచుకున్న విక్రమ్ జనార్దన్ పై కక్ష పెంచుకొన్నాడు. ఈ నెల 7వ తేదీ రాత్రి పెరుగు కోసం కిరాణాషాప్ దగ్గరకి వచ్చిన జనార్దన్ పై విక్రమ్, అతని తల్లి ఎల్లమ్మ ,తండ్రి శ్రీను, తమ్ముడు అజిత్ లు కలిసి దాడి చేశారు. తీవ్ర గాయల పాలైన జనార్దన్ ని కుటుంబ సభ్యులు హైదరాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రెండు రోజులుగా చికిత్స పొందుతున్న జనార్దన్ మంగళవారం రాత్రి మరణించాడు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

అనిల్‌ను సన్మానించిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఎర్రవత్ అనిల్ ను, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలసి, శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు.నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్‌లో కలిసి మాట్లాడారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వేంట ఇతర నాయకులు ఉన్నారు.

మహిళ ఫిర్యాదుతో ఎస్సై ప్రవీణ్ కుమార్ పై వేటు

- ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

ఫిర్యాదు చేసేందుకు వచ్చిన తనపై శాలిగౌరారం ఎస్సై వాసా ప్రవీణ్ కుమార్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని గౌరారం గ్రామానికి చెందిన నిఖిల అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రవీణ్ కుమార్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. తనను లైంగికంగా వేధించిన ఎస్సై వాసా ప్రవీణ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని నిఖిల కొద్ది రోజుల క్రితం ఎస్పీ శరత్ చంద్ర పవార్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. అనంతరం డిఐజి కి కూడా ఫిర్యాదును అందజేసింది. అధికారులు ఎస్సై ప్రవీణ్ కుమార్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిఖిల మరోసారి నల్లగొండ ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఎస్సై ప్రవీణ్ కుమార్ పై బదిలీ వేటు వేశారు. ఆయనను ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా సైదులును నియమించారు.

ప్రజా నాయకుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి



చింతపల్లి: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రజా నాయకుడని మాజీ సర్పంచ్ లు , కాంగ్రెస్ జిల్లా నాయకులు గౌని జంగయ్య, కురుమేటి బజారు అన్నారు. రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మండలంలోని కురుమేడు బడాయి గడ్డ వద్ద ఏర్పాటుచేసిన రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. ప్రజల కోసం పుట్టి,ప్రజల పక్షాన నిలిచి, ప్రజలతో కలిసే ప్రయాణంలో అసలు బాసిన అందరి బంధువు, ప్రజాసంక్షేమ పథకాలతో ప్రజలలో నిలిచిపోయిన ఏకైక ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని వారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వృద్దులు వితంతువులు వికలాంగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐత పాక సుభాష్, ఏకుల జంగయ్య , కుర్మేటి రామకృష్ణ ఉన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం, మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు, ఉద్యోగుల బదిలీల అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....గత జూన్ మాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాలో మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారని, రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లకు పైగా మొక్కలు నాటే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని, గ్రామాలకు అవసరమైన మొక్కలను, అందులో పెద్ద మొక్కలను నాటాలని, ప్రతి మొక్కను జియో టాగ్ చేయాలని సూచించారు. ఆడబిడ్డలను ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని, సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి సంఘాలను ప్రోత్సహించడం, మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని, 16 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని, జిల్లా, మండల మహిళా సమాఖ్యలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని యాక్షన్ ప్లాన్ తో వర్క్ షాప్ లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి. సంక్షేమ హాస్టళ్ళు, పాఠశాలల్లో పారిశుధ్యం ముఖ్యమని, కిచెన్, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డెంగీ, మలేరియా, అతిసారా వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆశా, ఎఎన్ఎం సిబ్బంది క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగం సంబంధించి ఎరువులకు ఎలాంటి కృత్రిమ కొరత లేకుండా చూడాలని, రైతు భరోసా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు నేస్తం ప్రోగ్రాముల ద్వారా రైతులకు కావలసిన సలహాలు, నూతన సాగు విధానాలపై ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులలో పూర్తి కాని పనులను వెంటనే చేయాలని తెలిపారు. టీచర్ల బదిలీలు విజయవంతంగా జరిపిన విధంగానే ఉద్యోగుల బదిలీలు నిబంధనలను పాటిస్తూ ఈనెల 20 లోగా ముగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే, అదనపు కలెక్టర్లు పి. బెన్ షాలోమ్, కే. గంగాధర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజా రాణి, జిల్లా పరిషత్ సిఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఏ. కృష్ణన్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పంచాయత్ అధికారి సునంద, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా ఎక్సైజ్ అధికారి సైదులు, పంచాయత్ రాజ్ ఇ.ఇ. వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెట్టింగ్ అధికారి సబిత, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

బియ్యం అక్రమ రవాణాపై జాయింట్ ఆపరేషన్

- పట్టుబడిని 642 బస్తాల రేషన్ బియ్యం

నవతెలంగాణ-కోదాడరూరల్



రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఆంధ్ర, తెలంగాణ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. మూడు రోజుల క్రితం ఓ వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ బండిపై రేషన్ బియ్యం రెండు బస్తాలు వేసుకొని వెళ్తుండగా మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు విచారిస్తే అతను జగ్గయ్యపేట మండలం అన్నారం గ్రామానికి చెందిన వ్యక్తిగా తేలింది. రెండు బస్తాల రేషన్ బియ్యం 90 కేజీలుగా పోలీసులు గుర్తించారు. వ్యక్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు తమదైన శైలిలో సదరు వ్యక్తిని విచారిస్తే అసలు విషయం బయటకు పొక్కాడు. తాను కొన్న బియ్యం జగ్గయ్యపేట మండలం వ్యక్తికి అమ్ముతున్నానని చెప్పాడు. పోలీసులు ఆ వ్యక్తిని తీసుకొని వచ్చి విచారించగా తాను ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన నర్సింహారావు అనే వ్యక్తి బియ్యం వ్యాపారం చేస్తాడని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రంగంలోకి రెండు రాష్ట్రాల పోలీసులు తనిఖీలు చేయగా 642 బస్తాలు సుమారు 65 టన్నుల రేషన్ బియ్యం దొరికింది. వాటిలో తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చిన బియ్యం 32 1/2 క్వింటాల బియ్యంగా తేల్చారు. రేషన్ బియ్యం పోలీసులు స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి 32 1/2 రేషన్ బియ్యాన్ని తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్నట్లు తెలిపారు.

తపాల శాఖలో కొత్త నియామకాలు

నవతెలంగాణ-సూర్యాపేట

తపాల శాఖలో కొత్త నియామకాలు చేపడుతున్నట్లు డివిజన్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జి సైదులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సాహవంతులైన లక్ష్యం కోసం అకుంఠిత దీక్షతో పని చేయగలిగిన యువతీ యువకుల కోసం తపాల శాఖ సూర్యాపేట డివిజన్ సువర్ణావకాశం అందిస్తుందన్నారు. డివిజన్‌లోని 347 పోస్టు ఆఫీసుల పరిధిలో కమీషన్ ప్రాతిపదికన పనిచేయుటకు 18 ఏండ్లు నిండి 10వ తరగతి ఉత్తీర్ణులైన ప్రతిభావంతులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అనుభవం లేకపోయినా వారికి తగు శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. ఎంపికైన వారు డివిజన్ పరిధిలో ఎక్కడైనా పనిచేసేందుకు అర్హులు అని పేర్కొన్నారు. గృహిణిలు, పార్ట్ టైం ఉద్యోగులు, ఇతర ఇన్సు రెన్స్ కంపెనీల ఏజెంట్లు, పోస్టు ఆఫీసు ఏజెంట్లు కూడా ఈ ఏజెన్సీ తీసుకోవచ్చన్నారు. ఆకర్షణీయమైన కమీషన్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో సుమారు 100 మందికిపైగా ఏజెంట్లను నియమిస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు ఎస్ఎస్‌సీ మెమో, ఆధార్ కార్డు, పాస్‌ఫోటోలు తీసుకొని ఈ నెల 18న ఉదయం 10 గంటలకు సూర్యాపేట హెడ్ పోస్టు ఆఫీసులో జరుగు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. మిర్యాల గూడెం హెడ్ పోస్టు ఆఫీసు పరిధిలోని ఈ నెల 19న ఉదయం 10 గంటలకు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 9985392675 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.



ఎస్ఓపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కస్తూరిబా గాంధీ పాఠశాల ఎస్ఓ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్గొండజిల్లా త్రిపురారం మండలం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గత వారం రోజులుగా విద్యార్థులు తినే భోజనంలో పురుగులు వస్తున్నాయని ఎస్ఓ కు ఎంత చెప్పినా పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థులు చేసేదేమీ లేక తల్లిదండ్రులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. పురుగులతో భోజనం చేసిన కొంతమంది విద్యార్థులు వాంతులు, విరోచనాలతో అనారోగ్యానికి గురయ్యారని ఆవేదన చెందారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలో నేటి వరకు ఏనాడు మెనూ పాటించిన దాఖలాలు లేవని ఆరోపించారు. సంక్షేమ శాఖల హాస్టల్లు, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని స్వయంగా జిల్లా కలెక్టర్ చెప్పిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. జీసీడీఓ పాఠశాలలను తనిఖీ చేయడం లేదని పేర్కొన్నారు. విషయంపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చందు, నవీన్, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.



పనులు పారదర్శకంగా ఉండాలి

- పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందించాలి
- కేసారం డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట

కేసారం ఫేస్-2 లోని డబుల్ బెడ్రూం ఇండ్లలో సిసి రోడ్లు, సంప్ పనులను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కేసారం మొదటి, రెండో ఫేస్ డబుల్ బెడ్రూం ఇండ్లను, ప్రైమరీ పాఠశాలతో పాటు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, జెడ్పి ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేసారం ఫేస్-1 రెండుపడకల గదుల ఇండ్ల తో పాటు ఫేస్-2 లోని సంప్, సిసి రోడ్ల పనులను పరిశీలించి పనులు నాణ్యతతో ఉండాలని పనులు అలాగే వేగవంతం చేయాలని సూచించారు. రెండు పడకల ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లను త్వరలో చేపట్టాలని, వాటర్ లైన్, శానిటరీ పనులు సక్రమంగా మొదలు పెట్టనందున ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసారంలోని ప్రైమరీ, సూర్యాపేటలోని జెడ్పి ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున పిల్లలకు మెరుగైన విద్యా బోధన అందించాలని సూచించారు. అదేవిదంగా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లల ప్రవేశాలు, హాజరు శాతం ఎక్కువగా ఉండాలని పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ వివరాలు తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు మైనర్ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం ఫేస్-2 రెండుపడకల గదుల ఇండ్ల పనులపై ఆర్‌డిఓ, ఆర్అండ్ బి ఇంజనీరింగ్ అధికారులతో పనులపై సమీక్షించి, పనులు వేగవంతం గా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లి నాగేశ్వరావు డిమాండ్

నవతెలంగాణ-నేరేడుచర్ల



అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఎస్సై మృతికి నిరసనగా దళిత సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నేరేడుచర్ల అరిబండి భవన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. సీఐ జితేందర్ రెడ్డికి సహకరించిన ఇతర సిబ్బందిపై విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొదమ గుండ్ల నగేష్, టిడిపి మండల అధ్యక్షుడుఇంజమూరి వెంకటయ్య, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య, సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి, కేవీపీఎస్ మండల నాయకులు గుర్రం ఏసు, కోదాటి సైదులు, వేముల రవి, రైతు సంఘం నాయకులు కుంకు తిరుపతయ్య, పి వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మధు, సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కల్వకుంట్ల రైతు




నవతెలంగాణ -మునుగోడు

మండలంలోని కల్వకుంట గ్రామానికి కూలి పనికి వచ్చిన మహిళ పత్తి తీస్తుండగా బంగారు గొలుసు పడిపోయినది ఆరోజు ఎంత వెతికినా గాని బంగారు గొలుసు దొరకపోవడంతో ఆ మహిళ తీవ్ర మనస్థాపం చెందింది . అదే గ్రామానికి చెందిన బొందు యాదయ్య ఈ ఏడాది వ్యవసాయ పనుల్లో భాగంగా అదే పత్తి చేనులో గుంటుక కొడుతుండగా బంగారు గొలుసు నాగలికి తలిగి రైతు యాదయ్యకు కనపడడంతో గొలుసును బాధితురాలికి ఇచ్చేందుకు వెంటనే ఆ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కు ఫోన్ చేసి పోయిన బంగారు గొలుసు దొరికిందని బాధితురాలకు చెప్పడంతో ఆనందపడి దొరికిన గొలుసును బాధితురాలకి ఇచ్చి రైతు యాదయ్య మానవత్వాన్ని చాటుకోవడంతో కూలి పనులకు వచ్చిన కూలీలు , ఆ గ్రామంలోని రైతులు యాదయ్యను అభినందించారు.

ఉపాధ్యాయ పోస్టులు పెంచి డీఎస్సీ పరీక్ష నిర్వహించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే ందుకు ఉపాధ్యాయ పోస్టులు పెంచి డీఎస్సీ పరీక్ష నిర్వహించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్ డిమాండ్‌చేశారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెను వెంటనే గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించ కుండా లక్షల రూపాయలు కోచింగ్ సెంటర్లకు ఖర్చు పెట్టి సంవత్సరాల తరబడి పరీక్షలకు సిద్ధమవుతున్న వేళ నిరుద్యోగులను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షలకు మధ్యలో సమయం ఇవ్వకుండా పరీక్షలు నిర్వహించడం టీఎస్‌పీఎస్సీ నిర్ణయం వల్ల మానసిక ఒత్తిడికి లోనవుతారన్నారు. పరీక్షలకు సమాయత్తమయ్యే సమయం కేటాయించాలని డిమాండ్‌చేశారు. స్పందించని యెడల టీఎస్‌పీఎస్సీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో డీవైఎఫ్ఐ మండలకమిటీ సభ్యులు సుక్క శ్రీకాంత్ ఉన్నారు.

ఉద్యోగ ప్రస్థానంలో బదిలీలు అనివార్యం

నవతెలంగాణ-తిరుమలగిరి



ఉద్యోగప్రస్థానంలో బదిలీలు అనివార్యమని, నిబద్ధతతో పనిచేసిన గొప్ప గురువులను విద్యార్థులు ఎప్పటికీ మరిచిపోలేరని తాటిపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు అన్నారు. ఇటీవల పూర్తైన తెలంగాణ టీచర్స్ బదిలీలు పదోన్నతుల్లో భాగంగా బదిలీ ఐన టీచర్స్ కు వీడ్కోలు సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. బదిలీ అయిన టీచర్స్ ను విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వి.వెంకటేశ్వర్లు, ఎస్.స్వర్ణలత, ఆసిఫ్ అలీ, ఆర్.ఝాన్సీ రాణి,యాదగిరి, మున్వర్,టి.ప్రభాకర్, కె.సీత,ఎం.లింగయ్య,కె.సంతోష్, ఎన్.బాలకిషన్,ఎన్ .వెంకన్నపి.వెంకటేశ్వర్లు కె.సత్తయ్య,రాజీవ్, స్వప్న పాల్గొన్నారు.

కస్తూర్బాలు.. భళా

- విద్య, వినియం, క్రమశిక్షణకు నిలయం
- ఉత్తమ ఫలితాలకు ప్రత్యేక తరగతులు
- పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత
- పౌష్టికాహారం.. ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ
- పాఠశాలలు, కళాశాలల్లో లక్ష్యానికి మించి ప్రవేశాలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



అనాథలు, నిరుపేదలు, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో బాలిక విద్యకు కస్తూరిబా పాఠశాలలు నిలయంగా మారాయి.విద్యార్థినులు చదువుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో కస్తూర్బా విద్యాలయాలను నిర్వహిస్తోంది. ఈ విద్యాలయాలు నాణ్యమైన విద్యకు, వినయానికి క్రమశిక్షణకు చిరునామాగా మారాయి. అధునాతన తరగతి గదులు, ఉచిత విద్య, భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తున్నారు. ఏటా పది, ఇంటర్మీడియట్లో మెరుగైన ఫలితాలు సాధిస్తుండటంతో పేద బాలికలను వీటిలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం కూడా సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తోంది. ప్రభుత్వ పాఠశాలలతో పోల్చితే వీటిలోనే ఉత్తమ బోధన అందుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. చదువుతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారు. గత ఏడాది పదవ తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించారు.ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరంలో కస్తూర్బా పాఠశాలలు, కళాశాలల్లో లక్ష్యానికి మించి ప్రవేశాలు ఉండటం గమనార్హం. నేటికీ ప్రవేశాల సంఖ్య 8100 పైనే జరిగింది. ఈ ప్రవేశాల సంఖ్య మరింత పెరిగే అవకాశం కూడా ఉంటుందని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణింపు...

జిల్లాలో 27 కస్తూర్బా విద్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వాటిలో 14 చోట్ల జూనియర్ కళాశాలలు నిర్వహిస్తున్నారు. కస్తూర్బాల్లో నిర్వహణకు ప్రత్యేకాధికారులు, బోధనకు సీఆర్టీలు(క్లస్టర్ రిసోర్స్ టీచర్స్) తాత్కాలిక పద్ధతిన పనిచేస్తున్నారు. మెరుగైన విద్యతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ఏటా అధికారులు లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. సీఆర్టీలు బాలికలకు అర్థమయేలా ప్రయోగాత్మక బోధనకు ప్రాధాన్యమిస్తున్నారు. బాలికలకు గుణాత్మక విద్య అందించడంతో పాటు వసతి సదుపాయం కల్పిస్తున్నారు. రెగ్యులర్ తరగతులతో పాటు ఉపాధ్యాయినుల పర్యవేక్షణలో అధ్యయన తరగతులు నిర్వహిస్తున్నారు. ఆరోగ్య రక్షణకు ప్రత్యేకంగా ఏఎన్ఎంలను నియమించారు. చదువుతో పాటు కరాటే, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో తర్ఫీదు ఇస్తున్నారు. కస్తూర్బాల విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పతకాలు సాధిస్తూ... ప్రత్యేకతను చాటుతున్నారు. వార్షిక పరీక్షలు ముగిసిన అనం తరం ఇంటర్మీడియట్ విద్యార్థినులు ఇంజనీరింగ్, మెడిసిన్ సీట్లు సాధించేలా ఈఏపీ సెట్, నీట్ వంటి వాటిపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వీటితో పాటు జీవన నైపుణ్యాలు పెంపొందించేలా అవగాహన కల్పిస్తున్నారు.

సీట్ల సంఖ్యను పెంచితే బాగుంటుంది

సరిత (జిసిడిఓ) జిల్లా బాలికల అభివృద్ధి అధికారిణి నల్గొండ



కస్తూర్బాల్లో చదివే విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. వీరికి చదువుతో పాటు జీవన నైపుణ్యాలు, ధ్యానం, వ్యక్తిత్వ వికాసం తదితర వాటిపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి ఏడాది ఉత్తమ ఫలితాలు వస్తుండడంతో ఎక్కువ మంది చేరేందుకు ముందుకు వస్తున్నారు. ప్రతి తరగతిలో 40 మంది విద్యార్థులు ఉంటారు. సీట్ల సంఖ్యను పెంచి వాటి సంఖ్యకు అనుగుణంగా బిల్డింగ్ లను, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేస్తే విద్యార్థినిలకు మరింత ఉపయోగకరంగా ఉంటుంది.